TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 78 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.12.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## శ్మశానాలనూ వదలట్లేదు




మెదక్ :అమృత్ తెలంగాణ: అక్రమార్కులు శ్మశానాలనూ వదలట్లేదు. ఆ స్థలాలనూ కబ్జా చేస్తున్నారు. అంతేకాక శవాలను పూడ్చిపెట్టిన మట్టిపైనా కన్నేశారు. తవ్వకాల్లో ఎముకలు తేలుతున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఆ అస్థిపంజరాలను పక్కకు పడేసి మరీ యథేచ్ఛగా మట్టిని తవ్వి విక్రయిస్తున్నారు. రాత్రివేళల్లో సాగుతున్న ఈ అక్రమ మట్టి దందా విషయం సంబంధిత అధికారులకు తెలిసినా మౌనంగా ఉ ంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని మెలిగిరిపేట గ్రామ శ్మశాన వాటికకు 108 సర్వే నంబర్‌లో మూడు గుంటల భూమిని కేటాయించారు.

అయితే, ఈ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఏకంగా ఆ శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించారు. అదే సర్వేనంబర్ పక్కన గల 109 సర్వే నంబర్‌లో దళితులకు ఇండ్లస్థలాల కోసం కేటాయించిన భూమిని కూడా ఆక్రమించుకున్నారు. దీనిపై మెలిగిరిపేట గ్రామ దళితులు సదాశివపేట మండల డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అదే విధంగా సంగారెడ్డి మండల పరిధిలోని హనుమాన్ నగర్‌లో శ్మశానవాటికలోనే అక్రమార్కులు మట్టిని తవ్వి విక్రయిస్తున్నారు. ఈ శ్మశాన వాటిక గ్రామ సమీపంలోని చెరువు పక్కనే ఉంది. చెరువును పూర్తిగా తవ్వేసిన వ్యాపారుల కన్ను పక్కనే ఉన్న శ్మశానవాటికపై పడింది. అక్కడ మట్టిని తవ్వే క్రమంలో అస్థిపంజరాలు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు.

రాత్రి వేళల్లో మట్టి తవ్వకాలు

సంగారెడ్డి జిల్లాలో మట్టి, ఇసుక వ్యాపారులు రోజు రోజుకూ రెచ్చిపోతున్నారు. రాత్రి వేళల్లో జేసీబీల సహాయంతో చెరువులు, కుంటల్లో తవ్వడమే కాకుండా వాటి పక్కన ఉన్న శ్మశానవాటికలను కూడా వదలడం లేదు. మట్టి దందాకు హనుమాన్ నగర్ శ్మశానవాటిక బలైంది. రాత్రివేళల్లో జరుగుతున్న ఈ అక్రమ మట్టి దందాపై రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులకు తెలిసినా మౌనంగా ఉంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

అధికారులకు తెలిసినా చర్యలు శూన్యం

మట్టిదందా నిర్వాహకులు రెవెన్యూ అధికారుల కు నెలవారీగా తాయిలాలు సమర్పించుకోవడం వల్లే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని హనుమాన్‌నగర్ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మట్టిదందాపై వ్యాపారులను ప్రశ్నిస్తే బెదిరించడంతో పాటు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. అంతేకాక శ్మశానవాటిక నుంచి రాత్రిపూట మట్టిని తరలించుకుపోవడంపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. రాజకీయ పార్టీల పెద్ద నేతల అండదండలతోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారని ఆరోపించారు.

శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి.. మ్యాతరి ప్రేమల, మెలిగిరిపేట

సదాశివపేట మండలం మెలిగిరిపేటలో దళితుల శ్మశానవాటిక కబ్జాకు గురైంది. అధికారులు స్పందించి ఆ స్థలాన్ని కాపాడాలి. అదే విధంగా సర్వేనంబర్ 108లోని మూడు గుంటల శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించారు. సర్వేనంబర్ 109లో దళిత, బలహీన వర్గాల కోసం ఇండ్ల స్థలాలకు ఇచ్చిన ఖాళీ స్థలంలో ఇటీవల కొంతమంది చదును చేసి కడీలు పాతి కబ్జా చేశారు. అంతేకాక దానిపై నకిలీ పత్రాలు సృష్టించే యత్నం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేశాం. దళితుల భూమి కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి.

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏఐ హబ్, టీ స్క్వేర్ ప్రాజెక్టులపై శనివారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ సెంటర్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ చివరి వరకు ప్రారంభించాలని దిశానిర్దేశం చేశారు. టీ హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత, నైపుణ్యం విషయంలో రాజీ పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్ల తమ ఔట్‌లెట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వి హబ్ 24 గంటల పాటు పని చేయాలనీ, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ లో భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలనీ, ఇందుకోసం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేశ్‌రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రెటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీ నీటి దోపిడీకి సీఎం రేవంత్ వత్తాసు





హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఆంధ్రప్రదేశ్ చేస్తున్న నీటి దోపిడికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వత్తాసు పలుకుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా సీఎం ఎందుకు స్పందిచడం లేదని నిలదీశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ 463 టీఎంసీల నీళు మళ్లిస్తే, 112 టీఎంసీలు ఆపుకుంటామని కర్నాటక అంటుండగా, 74 టీఎంసీలు ఆపుకుంటామని మహారాష్ట్ర అంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కింద గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే, పైన కృష్ణా నీళు కర్నాటక మళ్లించుకుంటే తెలంగాణ పరిస్థితేంటని ప్రశ్నించారు. ”తెలంగాణకు బనకచర్ల పెను ప్రమాదంగా మారుతోంది. కేంద్రం అండతో ఏపీ ప్రభుత్వం బనకచర్లపై ముందుకెళ్తోంది. రేవంత్‌రెడ్డి దీన్ని అడ్డుకోకపోగా.. పరోక్షంగా సహకరిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారు. బనకచర్లపై కేంద్రం లేఖ రాసి 20 రోజులవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. ప్రాజెక్ట్ డీపీఆర్‌ను పరిశీలిస్తున్నామని కేంద్ర మంత్రి లేఖ రాశారు. దీనిపై రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు స్పందించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లట్లేదు?” అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎంగా ప్రజా ప్రయోజనాలు కాపాడతారా? స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటారా? చెప్పాలని డిమాండ్ చేశారు. ”మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు. ఆ నల్లమలను ఆనుకొని పారే కృష్ణా నదిలో మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా.. పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు. ఇప్పటి కైనా తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే న్యాయపరంగా పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## ఇంటర్ విద్యలో డిజిటల్ విప్లవం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ విద్యలో డిజిటల్ విప్లవం ప్రారంభమైందని ఎస్సీ, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డులోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నాణ్యత, జవాబుదారీతనం పెంచేందుకు ఇంటర్ బోర్డు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినూత్నంగా ఉపయోగించిందని వివరించారు. పేద, అణగారిన వర్గాలకు చెందిన యువతకు ఉత్తమ నాణ్యత గల విద్య అందించాలనే సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పాన్ని మంత్రి గుర్తు చేశారు. గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు, మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ అభ్యాస అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఇంటర్ బోర్డులో డిజిటల్ వ్యవస్థలో సీసీటీవీ కెమెరాలతో పర్యవేక్షణ, ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానం (ఎఫ్ఆర్ఎస్), మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ (హెచ్ఆర్ఎంఎస్) ఉన్నాయని వివరించారు. పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతున్నాయని చెప్పారు. రోజూ వాట్సాప్ ద్వారా విద్యార్థుల హాజర, క్రమశిక్షణను పెంచేందుకు తల్లిదండ్రులకు పంపిస్తున్నారని అన్నారు. ఏవీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం కోసం విద్యార్థుల సమస్యలను సులభంగా నమోదు చేసుకుని పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సీసీటీవీ కెమెరాలు, ఎఫ్ఆర్ఎస్‌ను ఉపయోగించి అన్ని ప్రభుత్వ కాలేజీల్లో సకాలంలో పర్యవేక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు సీసీటీవీ కెమెరాలతో అనుసంధానం చేశామన్నారు. మొత్తం 1,61,233 మంది విద్యార్థులుంటే 1,44,530 మంది ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థలో నమోదు చేసుకున్నారని చెప్పారు.

## 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపొచ్చు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీసీ రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం–2018లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ సెప్టెంబర్ 26న జారీ చేసిన జీవోలు 41, 42లపై మాత్రమే స్టే ఇస్తున్నట్టు హైకోర్టు స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వలేదని చెప్పింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక కోర్టుల జోక్యానికి వీల్లేదనీ, అందుకే ఎన్నికల నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోలేదని వివరించింది. జీవో 9 ప్రకారం బీసీ రిజర్వేషన్లు 25 నుంచి 42 శాతానికి పెంచడం వల్ల మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి పెరిగిన నేపథ్యంలో జీవోలు మూడింటిపైనా స్టే విధిస్తున్నట్టు చెప్పింది.

ప్రధాన కేసుల్లోని మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. వికాస్ కిషన్‌రావ్ గవాలీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని నిర్ధేశించిందని గుర్తు చేసింది. ఈ మేరకు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు తెలిపింది. అందుకే 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోపై స్టే విధిస్తున్నామని పేర్కొంది. జీవో వల్ల 50 శాతానికి మించిన 17 శాతం సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవచ్చని స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రక్రియలో జోక్యం చేసుకోవద్దన్న వాదనలు తమ ముందుకు వచ్చాయనీ, వాదనలు ప్రాథమిక దశలోనే ఉన్నందున సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన రాహుల్ రమేశ్‌వాఘ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆధారపడి మధ్యంతర ఉత్తర్వులు ఇస్తున్నట్టు వెల్లడించింది.

రిజర్వేషన్లను పెంచకుండా పాత విధానంలో అంటే 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. ఓపెన్ క్యాటగిరీలో ఎన్నికలు జరపొచ్చునని వెల్లడించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు వల్ల మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి పెరగడం సుప్రీంకోర్టుకు వ్యతిరేకమనీ, అందుకే స్టే ఇస్తున్నట్టు చెప్పింది. 50 శాతానికి మించి ఉన్న 17 శాతం రిజర్వేషన్లను జనరల్ క్యాటగిరీగా పరిగణించి పాత పద్ధతిలో అంటే 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం పాత విధానంలో అంటే బీసీలకు 25 శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు 10 శాతం చొప్పున కేటాయిస్తూ ఎన్నికలు నిర్వహించవచ్చునని చెప్పింది. పాత పద్ధతిలో సీట్ల రిజర్వేషన్ల ప్రక్రియను సవరించి ఆ మేరకు సీట్లను, రిజర్వేషన్లను ప్రకటించి ఎన్నికల ప్రక్రియ కొనసాగించవచ్చని వివరించింది.

ఈ మేరకు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మోహిద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గతంలో జారీ చేసిన స్టే ఆదేశాల ప్రతి శుక్రవారం అర్ధరాత్రి తర్వాత అందుబాటులోకి వచ్చింది. బీసీ రిజర్వేషన్లు 42 శాతంతో అమలు చేస్తే తిరిగి సరిదిద్దలేని పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని పేర్కొంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26న జారీ చేసిన బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన జీవో 9, గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులకు రిజర్వేషన్లను స్థిరీకరిస్తూ పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన జీవోలు 41, 42 అమలును నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఆదేశాలిస్తున్నట్టు చెప్పింది. కేశవ్ కిషన్‌రావు గవాలి కేసును పరిగణనలోకి తీసుకుని జీవోలపై స్టే ఇస్తున్నట్టు తెలిపింది.

రాహుల్ రమేష్ వాగ్–మహారాష్ట్ర మధ్య జరిగిన కేసులో సుప్రీంకోర్టు 2022లో ఇచ్చిన తీర్పులో ట్రిపుల్ టెస్ట్ చేయాలని ఆదేశించిందనీ, స్థానిక స్థాయిలో ఓబీసీలపై సమగ్ర డేటా సేకరించేందుకు ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలనీ, కమిషన్ అధ్యయనం చేసిన డేటా ఆధారంగా రిజర్వేషన్ శాతాన్ని నిర్ణయించాలని, మొత్తం (ఎస్సీ, ఎస్టీ, బీసీ) రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొందని, ఈ నేపథ్యంలో స్టే ఇస్తున్నట్టు వెల్లడించింది. ఇలా చేయకపోవడం వల్లే మహారాష్ట్రలో రిజర్వేషన్ల పరిధి 50 శాతానికి మించడాన్ని సుప్రీంకోర్టు నిలిపివేసిందని కూడా వివరించింది. స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసే పరిస్థితులు లేకపోతే పెంచిన 17 శాతం రిజర్వేషన్లను జనరల్ క్యాటగిరీగా పరిగణించాలనీ, ఆ మేరకు నోటిఫై చేసి ఎన్నికలు నిర్వహించాలని స్టే ఉత్తర్వుల్లో ఆదేశించింది. ఇదే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యాక కోర్టుల జోక్యానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పు ఉ న్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఎలక్షన్ నోటిఫికేషన్ విషయంలో జోక్యం చేసుకోవడం లేదని తెలిపింది. ప్రతివాదులు లేవనెత్తిన అంశాలపై ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం లేదని చెప్పింది. తదుపరి విచారణను డిసెంబర్ 3కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణులతో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) చర్చలు చేపట్టింది. వారి సూచన మేరకు తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

## వరంగల్, నల్లగొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వరంగల్, నల్లగొండలోనూ టీ–హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్టు వివరించారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగాగా ఆయన మాట్లాడుతూ సైన్స్‌కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్‌ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.

## ఈ నెల 13వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి 2వ సాధారణ జెడ్ పి టి సి, ఎం పి టి సి ఎన్నికల నిర్వహణ కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా కొనసాగించబడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు, అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, విజ్ఞప్తులను నేరుగా అధికారుల సమక్షంలో సమర్పించుకోవచ్చని చెప్పారు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ముఖ్య వేదికగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## వెల్లుల్ల విద్యుత్ ఉపకేంద్రంలో భద్రతపై అవగాహన



మెట్ పల్లి రూరల్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 11 మెట్ పల్లి మండలం వెల్లుల్ల విద్యుత్ ఉపకేంద్రంలో స్థానిక సిబ్బందికి శనివారం భద్రతపై అవగాహన కల్పించారు. రూరల్ ఏ.ఈ రమేష్ మాట్లాడుతూ, భారతదేశంలో అగ్రభాగాన ఆదర్శవంతమైన సంస్థగా నిలిపేందుకు కృషి చేయాలని, భద్రతకు పెద్దపీట వేసి ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా సేఫ్టీ బెల్ట్, ఎర్త్ రాడ్, హెల్మెట్ ధరించి సురక్షితమైన పద్ధతులను అవలంబించాలని సూచించారు. లైన్ లో విద్యుత్ ప్రవహించడం లేదని ఖచ్చితంగా నిర్ధారణ చేసుకొని నిర్వహణలో భద్రతా నిబంధనలు పాటించాలని తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షులు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : Dr.Sri. యర్రమాద కృష్ణరెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ జిల్లాలో. సమాచార హక్కు వికాస సమితి కార్యకర్తలు అవగాహనా సదస్సులు పెట్టాలన్న పిలుపు మేరకు, ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని సమాచారహక్కు వికాస సమితి కార్యాలయములో.సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతోష్ కుమార్ ఆధ్వర్యములో RTI వారోత్స వాల్లో బాగాంగ ఘనంగాసమావేశం ఏర్పాటు చేసి RTI చట్టం గురించి జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతోష్ కుమార్ మమాట్లాడుతూ జవాబుదారితనం, పారదర్శకత కోసమే సహ చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం పౌరులకు గల ప్రాథమిక విధులు, బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులు అందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తు దారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. గ్రామస్థాయి వరకు గల ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం కొరకు ఆర్టిఐ జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. మండల డివిజన్ జిల్లా స్థాయిలో గల ఆర్టిఐ సామాజిక కార్యకర్తలు ప్రభుత్వ ఉ త్తర్వుల మేరకు ఆర్టిఐ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో. సమాచార వికాస సమితి జిల్లా ఉ పాధ్యక్షులు మునీశ్వర్ సుదర్శన్. SHVS జిల్లా సహాయ కార్య దర్శి కర్నెవర్ శేఖర్.కమలాకర్ తాళ్ల రవీందర్, క్రాంతికారి హమాలి యూనియన్ గౌరవ జిల్లా అధ్యక్షులు షేక్ సైజాద్ హుస్సేన్, ఎస్ఆర్పిసి జిల్లా అధ్యక్షులు మస్కరాజు, డైరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పసుపుల విజయ్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బోరేకర్ గంగారాం, సమాచార హక్కువికాస సమితి సభ్యులు మేకల జితేందర్, సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్, తప్రే, ఆనంద్, సుక్దేవ్ హరీష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు పేదలకు అందాలి : ఎమ్మెల్యే పాయల్ శంకర్






అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ప్రభుత్వ ఫలాలు నిరుపేదలకు అందలాంటే రాజకీయాలకు అతీతంగా పనులు జరగాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. నిరుపేదల సొంతింటి కలలు సహకారం చేసేలా చేపడుతున్న ఇండ్ల నిర్మాణం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం బోరజ్ మండలంలోని పూసాయి, మాండగడ గ్రామాలలో ఇందిరమ్మ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అంజూరైన ఇండ్లకు స్థానిక నాయకులు, లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఇండ్లు లేని నిరుపేదలు ఎవ్వరు ఉ ఒడకూడదని సదుద్దేశంతో ఇప్పటికే 4 కోట్ల 80 లక్షల ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఈ సంవత్సరం మరో 2 కోట్ల 40 లక్షల ఇంటి నిర్మాణ కార్యక్రమం జరుగుతోందన్నారు. పేదల సొంతింటి కలను సహకారం చేసేలా భూమి పూజ చేసిన ఇండ్లకు అధికారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. కార్యాలయంలో పలువురు బిజెపి నాయకులు, అశోక్ రెడ్డి.రమేష్. గంగాధర్ సంజు. గణేష్ శ్రీనివాస్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత

### జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్

### ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...ఆడపిల్లల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్థనే పని చేస్తుందన్నారు. వారికి కోసం ప్రత్యేకంగా జేజేబీ కోర్టు, చైల్డ్ లైన్, ఐసీపీఎస్, ష్యూర్ ఎన్జీవో పని చేస్తున్నాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారు ఎవరికి భయపడకుండా డయల్ 1098,100 నంబర్లకు కాల్ చేయాలన్నారు. అనంతరం జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ... కష్టపడి చదువుతూ ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ బాలిక సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం బాగుందన్నారు. అనంతరం బాలికలతో కలిసి కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ కార్యక్రమంలో ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, క్రీడా పాఠశాలకోచ్ కబిర్ దాస్, డిసిపియు కౌన్సిలర్ పద్మ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ వెంకటేష్, ష్యూర్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్వైజరలు కిరణ్, సౌజన్య లు పాల్గొన్నారు.

## మోడల్ బోథ్ గా తీర్చిదిద్దుతా

### కూడళ్లను పరిశీలించి సమస్యలు తెలుసుకొని
### రూ. 18 కోట్లతో సెంటర్ లైటింగ్ తో రోడ్లు మంజూరు
### రూ. 10 కోట్లతో బోథ్ పట్టణ సుందరీకరణ
### బోథ్ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్
### తక్షణమే R&B మరియు PR శాఖ అధికారులతో క్యాంపు ఆఫీసులో సమావేశం





అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ బోథ్ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకస్మాత్తుగా పర్యటించారు. ఈ సందర్భంగా బోథ్ పట్టణంలోని కూడళ్లను, వీధులను నాయకులతో మరియు R&B మరియు PR శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీల్లో గల బీడీ కార్మికులు, స్థానికులతో ఎమ్మెల్యే ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ పట్టణాన్ని మోడల్ బోథ్ గా తీర్చిదిద్దుతామని, అందు కొరకే ఈరోజు పట్టణంలోని అన్ని కాలనిల్లో గల రోడ్లను స్వయంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. అనంతరం తక్షణమే క్యాంపు కార్యాలయంలో R&B మరియు PR శాఖ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. రూ. 10 కోట్లతో స్వరలోనే రోడ్లు నిర్మిస్తామని, మరియు రూ. 18 కోట్లతో సెంటర్ లైటింగ్ తో సుందరికరణ కొరకు సైతం పాటుపడతాం. అన్ని కూడళ్ళ రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, రానున్న రోజుల్లో కచ్చితంగా మోడల్ బోథ్ గా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. డిగ్రీ కాలేజి కొరకు సైతం ప్రభుత్వంతో కొట్లాడుతున్నాం, ఫైర్ స్టేషన్ కొరకు సైతం ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని అన్నారు. ఎలక్షన్ల సమయంలోనే రాజకీయం, తర్వాత అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో R&B శాఖ DE అరవింద్, PR DE ధర్మేందర్, AE చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతికి అంకితం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తున్నటువంటి వివిధ ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమాన్ని పార్లమెంట్ సభ్యులు గేధం నగేష్ మరియు శాసనసభ్యులు పాయల్ శంకర్ , శాస్త్రవేత్తలు, అధికారులు మరియు రైతులతో కలిసి వీక్షించడం జరిగినది ఈ కార్యక్రమంలో డా. ఎన్. రామ గోపాల వర్మ, ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి గారు, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్ , జిల్లా ఉద్యాన అధికారి నరసయ్య కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ శాస్త్రవేత్తలు డా. రఘువీర్, డా. ఎం. సురేశ్, డా. జి. శివ చరణ్, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రధానమంత్రిప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించడం జరిగినది. తర్వాత రైతులను ఉద్దేశించి పార్లమెంటు సభ్యులు మరియు శాసనసభ్యులు మాట్లాడడం జరిగినది. ప్రస్తుతం రైతులు పడుతున్న కష్టాలను అధిగమించే సాంకేతికతను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. అధునాతన విత్తనాలు, సాంకేతిక పరికరాలు మరియు ఆధునిక సాగు పద్ధతుల ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవాలి, రైతులను ఒకే పంటకు పరిమితం చేయకుండా, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలైన పప్పు ధాన్యాలు, నువ్వులు, మొక్క జొన్న, కూరగాయలు వంటివి సాగు చేయాలని సూచించారు. పప్పు దినుసు పంటల సాగు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఇలాంటి కృషి విజ్ఞాన కేంద్రం వంటి సంస్థల సహాయం తో రైతులు స్వయం సమృద్ధి సాధించి ముందుకు సాగాలని ఆశించారు. అనతరం కెవికె వారు ఏర్పాటు చేసినటువంటి వ్యవసాయ ప్రదర్శనను, డ్రోన్ ప్రదర్శనను ప్రజాప్రతినిధులు, రైతులు తిలకించడం జరిగినది. రైతులకు రూపాయలు 42,000 కోట్ల విలువ గల పలు ప్రాజెక్టులను రానున్న ఐదు సంవత్సరాలకు గాను రైతు సంక్షేమం కొరకు రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి ప్రధానమంత్రి కృషి యోజన, వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన, విలువ జోడి

## విద్యార్థులు చదువుపై మాత్రమే దృష్టి పెట్టాలి. జూనియర్ సివిల్ జడ్జి అరుణ్.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 11: ప్రతి విద్యార్థి చదువుపై మాత్రమే దృష్టి పెట్టి భవిష్యత్తు కోసం ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు.శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆరపేట లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసారు.ఈ సదస్సుకి ముఖ్య అతిధిగా హాజరు అయిన ఆయన మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించడానికి బాల్యం నుండే చదువుపై దృష్టి పెట్టి ఒక లక్ష్యం

సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పుడు మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశలు ఉ న్నందున ఎట్టి పరిస్థితుల్లో చదువుని మధ్యలో ఆపివేయొద్దని సూచించారు. స్కూల్ లో కానీ, ఇంటి వద్ద కానీ ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా, ప్రవర్తించినా మౌనం వహించకుండా టీచర్స్ ద్వారా కానీ, పేరెంట్స్ ద్వారా కానీ పోలీసులును ఆశ్రాయించాలని సూచించారు. అనంతరం బాలికలకు అండగా ఉన్న పొక్సో ఇతర చట్టాల గూర్చి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ లు విద్యార్థులకు అవగాహనా కల్పించారు.

అనంతరం జడ్జి అరుణ్ కుమార్ పాఠశాల లోని తరగతి గదుల్ని, వంట గదిని, స్టోర్ రూమ్ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రిన్సిపాల్ డి.మాధురి,వైస్ ప్రిన్సిపాల్స్ మీనాక్షి, శ్యామల, న్యాయవాదులు గజేల్లి రాందాస్,పడిగేల శ్రీనివాస్, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్,కాజీపేట స్రవంతి, మగ్గిడి నర్సయ్య, రాజేష్,రాజశేఖర్,నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి బాధాకరం

హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి శనివారం ఆకస్మిక తనకి చేశారు. ఈనెల ఏడవ తేదీన అనుమానాస్పద స్థితిలో విద్యార్థి వివేక్ మృతి చెందిన స్థలాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థి మృతి చెందడం బాధాకరమైన విషయమని గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ను ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి మృతి పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, పోలీసుల విచారణలో మృతికి గల కారణాలు బయటపడతాయన్నారు. విద్యార్థి కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేయాలో ఆలోచన చేస్తున్నామన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

**అమాయక ప్రజలు చైతన్యంగా ఉండాలి**

**డబ్బు పై అత్యాశ తో, ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమయంలో లోను వస్తుందని సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న ప్రజలు.**

**ఆర్థిక నేరం, సోషల్ మీడియా నేరం, యూపీఐ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ ఎలాంటి సైబర్ నేరాలకైన 1930 కి సంప్రదించాలి.**

**ఈవారం జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. ఈవారం జిల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలలో బాధితులు వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల నందు ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నీడలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు సూచనలు ఇచ్చారు.

ఆదిలాబాద్ జిల్లా నందు నమోదైన పలు సైబర్ నేరాల వివరాలు సైబర్ నేరాల పద్ధతులు.

మావలా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితుడు దని లోన్ ఆప్ ద్వారా లోన్ వచ్చిందని భక్తుడు కొంత డబ్బు చెల్లించాలని బాధితుని వద్ద నుండి 10,270 రూపాయలను మోసం చేసి తస్కరించడం జరిగింది.

ఇన్స్టాగ్రామ్ నందు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయవచ్చు అని భాధిత నివాదం నుండి దాదాపు 9000 తిరస్కరించడం జరిగింది.

తలమడుగు మండలానికి చెందిన ఒక వ్యక్తికి తక్కువ ధరకే ఐఫోన్ ఆఫర్లో వస్తుందని ఫోన్ ద్వారా నమ్మబలికి అతని వద్ద నుండి 28 వేల రూపాయలను తస్కరించడం జరిగింది.

ఆన్లైన్ నందు టూరిజం పేరుతో డెల్ సౌత్ ట్రావెల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితుడు 75 వేల రూపాయలను చెల్లించగా అది మోసం అని తేలి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆన్లైన్ నందు వాట్సప్ నందు ఫేక్ అప్లికేషన్లు ఉంటాయి వాటి పట్ల అప్రమత్తతో ఉండాలని వాటిని డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు.

# మెట్ పల్లిలో మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు ధర్నా




మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 11మెట్ పల్లి లో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఓజ్జెల బుచ్చిరెడ్డి ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. తాము అన్ని అనుమతులతో మొరం తరలిస్తున్నప్పటికీ, బుచ్చిరెడ్డి అడ్డుకుని డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్న తమను వేధిస్తున్నారని నిరసనకారులు తెలిపారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

# బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత

**జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ ...ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...ఆడపిల్లల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్థనే పని చేస్తుందన్నారు. వారికి కోసం ప్రత్యేకంగా జేజేబీ కోర్టు, చైల్డ్ లైన్, ఐసీపీఎస్, ష్యూర్ ఎన్జీవో పని చేస్తున్నాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారు ఎవరికి భయపడకుండా దయల్ 1098,100 నంబర్లకు కాల్ చేయాలన్నారు. అనంతరం జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ... కష్టపడి చదువుతూ ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ బాలిక సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం బాగుందన్నారు. అనంతరం బాలికలతో కలిసి కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ కార్యక్రమంలో

ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, క్రీడా పాఠశాలకోచ్ కబిర్ దాస్, డిసిపియు కౌన్సిలర్ పద్మ, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ వెంకటేష్, ష్యూర్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్వైజరలు కిరణ్, సౌజన్య లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్ తో లబ్ధిదారులు

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 11 పట్టణంలో శనివారం, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువైన చెక్కులను 55 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మోతే రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో

మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ, యూత్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై పోరాడుదాం



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఐసిడిఎస్ పరిరక్షణకై పోరాడుదాం దర్శనాల మల్లేష్ అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అదిలాబాద్ జిల్లా 10వ మహాసభలను నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు పతాకాన్ని సీనియర్ నాయకులు డి. సునీత ఆవిష్కరించారు అనంతరం బీటీర్ అన్నది వే పరిసర సత్యనారాయణ చిత్రపటాలకు సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దర్శనాల మల్లేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దర్శనాల మల్లేష్ మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న ఐసిడిఎస్ వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు అంగన్వాడీల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వి మహాసభల్లో ప్రభుత్వాలు విధానాలపైన చర్చించి సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో పోరాటాలను నిర్వహించేందుకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదికగా కానున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని అందులో భాగంగా పిఎంసి స్కూళ్లను తీసుకొచ్చి అంగన్వాడీలకు పోటీగా నిలిపిందని అన్నారు. ప్రతి బడ్జెట్లో ఐసిడిఎస్ కు నిధులను తగ్గిస్తూ నిర్వీర్యానికి పాల్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి మరిచిందని అన్నారు. అంగన్వాడి హక్కుల సాధన కోసం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అపోరాటాల్లో అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న,అన్నమొల్ల కిరణ్ ఉపాధ్యక్షులు నైతం శోభ,లింగాల చిన్నన్న,అగ్గిమల్ల స్వామి,గంగన్న సహాయ కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సురేందర్,అంగన్వాడి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి.వెంకటమ్మ,%ఖ%. సునీత నాయకులు పద్మ కళావతి,సుజాత,సుభద్ర,తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి సోదరులు కునింటి శ్రీధర్ రెడ్డి కుమార్తె శ్రేయ – సాయి కిరణ్ రెడ్డి ల వివాహం శుక్రవారం హైదరాబాద్ లోని శంషాబాద్ లో గల క్లాసిక్ కన్వేషన్ లో జరగగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . వారి వెంట మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్ , నలిమెల నవీన్ రెడ్డి , రెండ్ల రాజన్న , అంబడి అక్షయ్ , కడే దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలు పాటించాలి..




భువనగిరి :అమృత్ తెలంగాణ: న్యాయవాదులు నైతిక విలువలు పాటించాలని, కోర్టులు కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కోరారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జిల్లా కోర్టుల నూతన భవన శంకు స్థాపన శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవనాన్ని కాల పరిమితిలో పూర్తి చేయాలని ఆకాంక్షించారు. నేడు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తులు బాలికలకు శుభాకాంక్షలు తెలిపి వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి కె. శరత్, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్, శ్రీమతి జస్టిస్ కె.సుజన, జస్టిస్ వి. రామకృష్ణ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సరిత, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంతరావు , జిల్లా పరిపాలన యంత్రాంగం, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంశ్ యాదవ్, జిల్లా పోలీసు యంత్రాంగం, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటయ్య గౌడ్, కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, జిల్లాలోని రామన్నపేట, చౌటుప్పల్ , ఆలేరు, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు ఉన్నత న్యాయస్థాన చీఫ్ జస్టిస్ కు న్యాయమూర్తులను సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు వెన్నెల, జె భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఆర్.పాఠశాల విద్యార్తినిలచే స్వాగతనృత్యం చేయించారు.

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం అరుదైన రికార్డు




భువనగిరి : ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం అరుదైన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన రైతాంగ అనుకూల విధానాలతోటే ఇది సాధ్యపడిందని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ధాన్యం దిగుబడి లో అత్యధికంగా 148.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణా నిలబడిందని, తాము అధికారంలోకి వచ్చాక సాగు అయిన మూడు పంటలలో ఒక పంట మరో పంటతో పోటీ పడుతూ మూడు పంటలలోను ధాన్యం దిగుబడి లో రికార్డు సృష్టించిందన్నారు. ఈ వానాకాలంలో 148.3 లక్షల దిగుబడి అందుకు తార్కాణమన్నారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని ఆయన చెప్పారు.22 వేల నుండి 23 వేల కోట్ల వ్యయంతో ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన చెప్పారు. దిగుబడి అయిన మొత్తంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు, 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకాలు ఉన్నాయన్నారు . ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామన్నారు.

# నిషేధిత గంజాయి రవాణా ముఠా అరెస్ట్





అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: విశాఖ పట్టణం నుండి అశ్వారావుపేట మీదుగా నాగపూర్ కు తరలిస్తున్న రూ.1 కోటి 11 లక్షల విలువైన 222 కిలోల నిషేధిత గంజాయిని శనివారం టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. సీఐ నాగరాజు రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 8.30 గంటల సమయంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీలక్ష్మి తులసి ఆగ్రో పేపర్ మిల్స్ సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం వైపు నుండి అతివేగంగా వస్తున్న స్విఫ్ట్ డిజైర్ (ఏపీ 08 బీవీ 5868) కారును అడ్డగించి తనిఖీ చేయగా, అందులో 111 ప్యాకెట్లలో నింపిన 222 కిలోల గంజాయి లభించింది. దీనిపై విచారణలో హైదరాబాద్ కు చెందిన ఏ1 ఉంగరాల సరీన్ కుమార్ (రవాణాదారుడు), బెల్లంపల్లి కి చెందిన ఏ2 బాబర్ ఖాన్ (కారు యజమాని)లను అదుపులోకి తీసుకున్నారు. వారు విశాఖకు చెందిన ఏ3 పంగి శ్రీను వద్ద రూ.4 లక్షలకు గంజాయి కొనుగోలు చేసి, మహారాష్ట్ర నాగపూర్ కు చెందిన ఏ6 ఇంతియాజ్ కు అధిక ధరకు విక్రయించేందుకు వెళ్తుండగా పట్టుబడ్డారు. వాహన తనిఖీలను తప్పించుకునేందుకు హైదరాబాద్ కు చెందిన ఏ4 ఎండీ ఫీరోజ్, ఏ5 సంతోష్ లను పైలట్ వాహనాలు గా వినియోగించి నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి రవాణా ముఠాను పట్టుకున్న అశ్వారావుపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభినందించారు. స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు మొబైల్ ఫోన్లు, రూ.4 వేలు నగదు, జియో రూటర్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై నార్కోటిక్ యాక్ట్ కింద 250/2025 కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు. అరెస్టయిన సరీన్ కుమార్ పై గతంలో రెండు నార్కోటిక్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. సోదాల్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, అశ్వారావుపేట అదనపు ఎస్సై రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్



కాటారం :అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధన ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ శనివారం ఉదయం 10:30కు ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, ఏఎంసీ డైరెక్టర్ పిల్లమారి రమేష్ , కాటారం రైతులు పాల్గొనడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఈ పథకం కింద అధునాతన పంటలను రైతులు పండించాలని వ్యవసాయ పశు సంవర్ధక, మత్స్య పంటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అధిక లాభాలు రైతులు పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యదర్శి ఎండి ల షరీఫ్, రైతులు పాల్గొనడం జరిగింది.

# మహిళ దినోత్సవం లాగే బాలికల దినోత్సవానికి ప్రాధాన్యత ఇవ్వాలి



మల్హర్ రావు. ::అమృత్ తెలంగాణ: మహిళ దినోత్సవం లాగే బాలికల దినోత్సవానికి ప్రాధాన్యత ఇవ్వాలని యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.శనివారం మాట్లాడారు ఆడపిల్లని మా ఇంటి మహాలక్ష్మిని పిలుస్తారు.స్త్రీని దేవతతో పోల్చుతారు.కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు.నిత్యం వారిపై ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు.వారిపై ఇంటా బయటా అనేక ఆంక్షలు ఉంటాయని,ఆడపిల్లల జీవించే హక్కు మగపిల్లల జీవించే హక్కు లాగా గౌరవింపబడడం లేదన్నారు.చాలా దేశాల్లో అమ్మాయి పుట్టాలన్న కోరిక కంటే అబ్బాయి పుట్టాలన్న కోరిక ఎక్కువగా ఉంతుందని తెలిపారు.అమ్మాయి పుడుతుందని తెలిసినప్పుడు అబార్షన్ చేయించుకోడానికే ఎక్కువ మంది ఇష్టపడుతున్నారని పేర్కొన్నారు.కొన్ని దేశాల్లో ఒక వేళ ముందు అమ్మాయో, అబ్బాయో తెలియకపోతే అబ్బాయి కావాలనుకున్నప్పుడు అమ్మాయి పుడితే అమ్మాయిని చంపేయడానికి కూడా వెనుకాడటం లేదన్నారు.అమ్మాయిలకి సురక్షితంగా ఉండే వాతవరణం ఉండి, చక్కని చదువు ఉండి, ఆరోగ్యకరమైన జీవితం గడపగలిగే అవకాశం ఉంటే వారు తల్లులుగా, వ్యాపార వేత్తలుగా, గృహిణులుగా, రాజకీయ నేతలుగా ఎదిగి దిశానిర్దేశం చేయగలుగుతారని తెలిపారు.కానీ ప్రపంచవ్యాప్తం గా చాలా మంది ఆడపిల్లలకి అవన్నీ లభిచటం లేదు. వారి ఎన్నో హక్కులు వారు అనుభవించలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఏటా అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుతారు అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఇచ్చిన ప్రాధాన్యత బాలికల,దినోత్సవానికి కూడా ఇవ్వాలి.

# టెక్స్టైల్ పార్కులో అగ్ని ప్రమాదం




తంగళ్లపల్లి : అమృత్ తెలంగాణ: తంగళ్ళపల్లి మండలం బద్దెన పల్లి టెక్స్ టైల్ పార్కులో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. టెక్స్ టైల్ పార్కులోని కళ్యాడపు సుభాష్ కు సంబంధించిన టెక్స్ టైల్ పవర్లూమ్ పరిశ్రమలో కార్మికులు నడిపిస్తున్న పవర్ లూమ్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చేరలేగాయి. అక్కడే ఉన్న కార్మికులు గమనించి మంటలను ఫైర్ సేఫ్టీ తో మంటలను ఆర్పి వేయడంతో ప్రమాదం జరగకుండా నివారించారు. అగ్నిమాపక శాఖకు సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకొని మంటలు వ్యాప్తి చెందకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టారు.తంగళ్లపల్లి పోలీసులు సైతం టెక్స్ టైల్ పార్కు వద్దకు చేరుకొని ప్రమాద పరిస్థితిని పర్యవేక్షించారు.

# వ్వాట్ డేనియల్ లవర్ ఇంతందంగానా?



2021లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్లాక్ బస్టర్ హిట్ 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లో అడుగుపెట్టింది సంయుక్త మీనన్. ఇందులో ఆమె రానా దగ్గుబాటి సరసన కథానాయికగా నటించింది. అందానికి అందం నటప్రతిభ ఉన్న నాయికగా పేరు తెచ్చుకుంది. డేనియల్ (రానా) వైఫ్ పాత్రలో డైనమిక్ నటనకు ప్రశంసలు అందుకుంది. 2022లో పృథ్వీరాజ్ 'కడువ'తో బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు ధనుష్ ద్విభాషా చిత్రం వాతి .. కళ్యాణ్ రామ్ పాన్ ఇండియా మూవీ 'బింబిసార'.. కన్నడలో గాలిపాట 2 చిత్రాల్లో నటిస్తోంది. కెరీర్ పరంగా క్షణం తీరిక లేనంత బిజీ అయిపోయింది సంయుక్త.2016లో పాప్ కార్న్ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన సంయుక్త సూపర్ హిట్ చిత్రం 'తీవండి'లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2021లో వెల్లం-ఆనుమ్ పెన్నుమ్ చిత్రాలతో నెమ్మదిగా నిలదొక్కుకుంది. సంయుక్త కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ ఉత్తమ నటి అవార్డును అందుకుంది. భీమ్లా నాయక్ - కడువ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు తనని గోల్డెన్ లెగ్ గా మార్చాయనడంలో సందేహం లేదు. సంయుక్తకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఇక ఇదే అదనుగా ఈ బ్యూటీ కూడా సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లతో అదరగొడుతోంది.

# కేతిక రాంగ్ టైమ్ లో అడుగుపెట్టిందా?



కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. పూరీ జగన్నాథ్ కొడుకు పూరీ ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కేతిక శర్మ ఆ సినిమా డిజాస్టర్ గా నిలవడంతో పెద్దగా హైప్ తెచ్చుకోలేకపోయింది. కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. ఇవన్నీ చూస్తుంటే కేతిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టైమ్ కరెక్ట్ కాదనిపిస్తోంది. నాలుగేళ్లుగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఒక్కటి కూడా సక్సెస్ ఇవ్వకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆఖరికి కేతిక రీసెంట్ గా రాబిన్హుడ్ సినిమాలో చేసిన ఐటెమ్ సాంగ్ కూడా ఆమెకు కోరుకున్న సక్సెస్ ను ఇచ్చి, తన కెరీర్ కు బ్రేక్ ఇవ్వలేకపోయింది. రొమాంటిక్ సినిమా తర్వాత కేతిక, నాగశౌర్యతో కలిసి చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్ తో కలిసి చేసిన రంగ రంగ వైభవంగా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో తన ఆశలన్నీ ఆమె కెరీర్లోనే నటించిన బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ అయిన బ్రో సినిమాపై పెట్టుకుంటే ఆ సినిమా కూడా తన ఆశలపై నీళ్లు చల్లుతూ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైంది. బ్రో సినిమా తర్వాత టాలీవుడ్ దర్శకనిర్మాతలు కేతికను పట్టించుకోవడం మానేశారు. హీరోయిన్ గా పాత్రలు తగ్గిపోవడంతో కేతిక రాబిన్హుడ్ లో ఐటెమ్ సాంగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సాంగ్ చేసింది. ఆ సాంగ్ లోని కేతిక బోల్డ్ మూవ్స్ సోషల్ మీడియాలో కాంట్రవర్సీ అయినప్పటికీ, ఆ సెన్సేషనల్ సాంగ్ కూడా అమ్మడి కెరీర్ కు ఏ మాత్రం ఉపయోగపడలేకపోయింది.

# ఇస్మార్ట్ బ్యూటీ సినిమా కష్టాలు..!



నన్ను దోచుకుందువటే సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. హీరోయిన్ గా మొదటి సినిమాతోనే మంచి మార్కులు దక్కించుకుంది. సుధీర్ బాబు కు జోడీగా ఆ సినిమా లో నటించిన నభా నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడం తో పాటు పెద్దల యొక్క చూపు పడేలా చేసింది. ఆ సినిమా తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చాయి. అనూహ్యంగా నభా నటేష్ యొక్క ప్రతిభ గుర్తించిన డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ ఏకంగా ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ ఇచ్చాడు. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడం మాత్రమే కాకుండా ఇస్మార్ట్ పోరీగా నభా నటించిన తీరు అందరిని ఆకట్టుకుంది. హీరోయిన్ గా ఆ సినిమా తో కమర్షియల్ హీరోయిన్ గా ఈ అమ్మడు నిలదొక్కుకోవడం ఖాయం అనుకుంటూ ఉండగా అనూహ్యంగా ఈ అమ్మడి కెరీర్ కు కరోనా కష్టం వచ్చి పడింది. వరుసగా సినిమాల్లో ఆఫర్లు వస్తాయని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా కరోనా వల్ల మొత్తం సీన్ రివర్స్ అయ్యింది. కాస్త గ్యాప్ రావడంతో ఈ అమ్మడిని జనాలు మాత్రమే కాకుండా సినీ వర్గాల వారు కూడా పక్కన పెట్టేసినట్లుగా ఉన్నారు. అందుకే ఈమద్య కాలంలో ఈ అమ్మడు కనీసం ఒక్కటి రెండు చిన్నా చితకా ఆఫర్లను కూడా దక్కించుకోలేక పోతుంది అల్లుడు అదుర్స్ మరియు మాస్ట్రో సినిమాల్లో నటించిన ఈ అమ్మడు కమర్షియల్ గా మళ్లీ బ్రేక్ ను దక్కించుకోలేక పోయింది

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఈ లుక్ కోసం 10ఏళ్లు శ్రమించిన సింగర్



ఇటీవలి కాలంలో గాయనీగాయకులు కూడా ఫిట్ నెస్ ఫ్రీక్ లు గా మారుతున్నారు. అందాల కథానాయికలకు ధీటుగా తమదైన గ్లామర్ తో ఓలలాడిస్తున్నారు. హీరోయిన్లతో పోలిస్తే టూ హాట్ గా కనిపించే గాయనీమణులకు కొదవేమీ లేదు. ఇక పాప్ గాయనిగా పాపులరైన నేహాభాసిన్ పరిచయం అవసరం లేదు. జగ్ ఘూమేయా (సుల్తాన్) .. ధుంకీ (మేరే బ్రదర్ కి దుల్హన్).. పర్వా వంటి చార్ట్ బస్టర్ సాంగ్స్ పాడిన గాయనిగా తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. బ్యాండ్ మేనేజ్ మెంట్ సమయంలో తన ఫ్యాటీ స్టమక్ ని చూస్తూ చాలా సిగ్గుపడేదానిని అని నేహా ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకుంది. అందాన్ని కాపాడుకునేందుకు గాయణీమనులు కూడా చాలా చేయాలి. నిరంతరం జిమ్ యోగా అంటూ పెద్ద షెడ్యూల్ ని క్రమం తప్పకుండా పాటించాలి. అప్పుడు మాత్రమే టోన్డ్ ఫిజిక్ ని మెయింటెయిన్ చేయగలరు. చాలా ఏళ్లుగా శ్రమించి నేహాభాసిన్ తన రూపాన్ని ఇప్పటికి మార్చుకోగలిగింది. మునుపటిలా బాన పొట్టతో కనిపించడం లేదు. పూర్తిగా టోన్డ్ ఫ్లాట్ స్టమక్ తో కనిపిస్తోంది. ఫిట్ బాడీతో గుబులు పుట్టిస్తోంది. ఇక తాజా ఇంటర్వ్యూలో నేహా కొన్ని సంచలన విషయాలను వెల్లడించింది. సరైన ఆకృతిలో నా పొట్ట లేనందున నేను అంతర్జాతీయ పాప్ స్టార్ ని కాలేనని అనుకునేదానిని అంటూ తన నిరాశ గురించి వెల్లడించింది. ఒకప్పుడు నేహా భాసిన్ పొట్టను చూసి వెక్కిరించేవారట. ఆమె కెరీర్ ప్రారంభ దశలో వెక్కిరింతలు.. అనుచిత వ్యాఖ్యల కారణంగా తాను చాలా మారానని తెలిపింది. బొద్దుతనం వల్ల అనారోగ్యం కూడా వెంటాడేదని వెల్లడించింది. ఇప్పుడు అద్భుతమైన రూపంతో ఆరోగ్యంగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. అంతేకాదు తన శరీరాన్ని ఇలా మార్చుకోవడానికి లేదా మలుచుకోవడానికి ఏకంగా ఆమెకు ఒక దశాబ్దం పట్టిందట. నేను 2002లో %ఎ×వాూ%తో నా కెరీర్ ని ప్రారంభించినప్పుడు ముఖ్యంగా మేనేజ్ మెంట్ లో చాలా బాడీ షేమింగ్ ఎదుర్కొన్నాను. ఆ తరువాత నేను 10 సంవత్సరాలు నా బరువు సమస్యల వల్ల చాలా అనారోగ్యం ఎదుర్కొన్నాను. నా శరీరాన్ని రూపాన్ని అంగీకరించేందుకు నిరంతరం పోరాడాను. నా మనసులో ఇవన్నీ పాతుకుపోయాయి" అని నేహా భాసిన్ చెప్పారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com